విజయవాడ వార్త

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కొడాలి నానికి మహిళల వినతి

గుడివాడ, ఆగస్టు 4 ప్రభాతవార్త: పట్టణంలోని 6వ వార్డులో ఎన్టీఆర్ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)కి వార్డులోని మహిళలు నిలుపుదల చేసిన ఫించన్లు, నూతన ఫించన్లు, టిడ్కో గృహాలు ఇప్పించాలని గురువారం వేడుకున్నారు. వార్డులో



పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ మీ సమస్యలు అన్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ పిజె.సంపత్‌కుమార్, రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డి, దేవేందర్‌రెడ్డిలపై చర్యలు తీసుకోవాలి – మాజీ ఎమ్మెల్యే 'రావి'

గుడివాడ, ఆగస్టు 4 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ 4వ కుమార్తె ఉమామహేశ్వరి మృతిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి, దేవేందర్‌రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు వన్‌టౌన్ ఎస్ఐ గౌతమ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద నుండి టిడిపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ నందమూరి కుటుంబంపై ఆర్థిక నేరస్థుడు విజయసాయిరెడ్డి, దేవేందర్‌రెడ్డిలు సోషల్ మీడియాలో



ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి ఎన్టీఆర్ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వంపై, వైకాపాపై నాయకులపై సోషల్ మీడియాలో పోస్టులు పెడితే పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారన్నారు. నేడు ఉన్నతమైన ఎన్టీఆర్ కుమార్తె మృతిపై అసత్య ప్రచారాలు చేస్తున్నా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. వెంటనే విజయసాయిరెడ్డి, దేవేందర్‌రెడ్డిలను అరెస్టు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరరావు, బిసి నాయకుడు యలమంచిలి సతీష్, తెలుగు యువత అధ్యక్షుడు గోవాడ శివ, జిల్లా బిసి సెల్ కార్యదర్శి దేవరపల్లి కోటి, నాయకుడు యార్లగడ్డ సుధారాణి, గొర్ల శ్రీలక్ష్మి, అసిలేటి నిర్మల, కంచర్ల సుధాకర్, జానీషరీఫ్, సునీల్, రమేష్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల విశిష్టతపై ర్యాలీ

గుడివాడ, ఆగస్టు 4 ప్రభాతవార్త: స్థానిక బాపూజీనగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల విశిష్టతపై అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు రాణి శిరీషబాయ్ పాలిచ్చే



తల్లులకు, గర్భవతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి పౌష్టికాహార కిట్లను గురువారం అందించారు. తల్లిపాల విశిష్టతపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ విజయ ఫ్లోరెన్స్, కమ్యూనిటీ ఆఫీసర్ రామారావు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ, వర్గీకరణే అంతిమలక్ష్యం – ఎంఆర్‌పిఎస్

గుడివాడ, ఆగస్టు 4 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్టీమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. స్థానిక గుడ్‌మెన్‌పేటలోని బాబూ జగజ్జీవన్‌రావ్ విగ్రహం వద్ద ఎబిసిడి వర్గీకరణే మాదిగల అంతమలక్ష్యం కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వర్షాకాల పార్లమెంటు



సమావేశాల్లో బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వర్గీకరణ బిల్లుకు చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలోని అధికార వివక్ష పార్టీలు, వర్గీకరణ బిల్లు మద్ధతు పలకాలని నాయకులను కోరారు. ఎబిసిడి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే షామేహ్రా కమిషన్ ఆధారంగా ఎసి రిజర్వేషన్ ఎబిసిడిలుగా వర్గీకరించి, పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. దండు వీరయ్య నాయకత్వంలో ఈ నెల 8, 9 తేదీలలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ క్యార్యక్రమంలో అత్తాటి సాల్మన్, కాటూరి శ్రీనివాస్, పసలాది శేఖర్, జి.సురేంద్ర, సాగర్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## 'ముర్రుపాలతో శిశువుకు పూర్తి ఆరోగ్యం'

గుడ్లవల్లేరు, ఆగస్టు 4 ప్రభాతవార్త: తల్లి ప్రసవించిన తరువాత వచ్చే ముర్రుపాలు చాలా శ్రేష్టమైనవని ప్రతి తల్లి బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు అందించాలని పామర్రు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి.వాణి తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా కవుతరంలో తల్లిపాల వారోత్సవాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు



ఎంతో శ్రేష్టమైనవని, దీనిలో కొలెస్ట్రా అనే పదార్థం మరియు అనేక రకాల పౌష్టిక పోషకాలు, వ్యాధినిరోధక శక్తి ఉంటుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కతల్లి తమ బిడ్డలకు కనీసం 6నెలల పాటు తల్లిపాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ ఇ.కళ్యాణి, సుధారాణి, ఏఎన్ఎం జి.రత్నమాల, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరికీ సొంతిల్లు ఆత్మస్థైర్యాన్నిస్తుంది

### ఎమ్మెల్యే పేర్ని నాని

మచిలీపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త : సొంత ఇల్లు అనేది మనిషికి ఎంతో ఆత్మస్థైర్యాన్ని ఇస్తుందని, ఎన్ని బాధలు ఉన్నా సొంతిల్లు ఉందనే ధైర్యాన్ని కలిగిస్తుందని, ఒకపూట తిండి తిన్నా.. తినకపోయినా మన ఇంట్లో ఉన్నామనే మానసిక శాంతి గొప్ప తృప్తినిస్తుందని మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) నిర్వచించారు. ఆయన గురువారం మండల పరిధిలోని నవీన్‌మిట్టల్ కాలనీ నందు 254 మంది లబ్దిదారులకు జగనన్న సంపూర్ణ గృహ పథకం పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాని



మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కాకపోతే క్రయ, విక్రయాలకు, తమ వారసులకు హక్కుగా అందించడానికి బ్యాంకుల నుండి ఋణాలు పొందడానికి అవకాశం ఉండదని, అందుకోసమే ఓ.టి.ఎస్ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, సొంత ఆస్తి కావాలనుకునే వారికి ఇదొక మంచి అవకాశమని, నామమాత్రంగా చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు. అనంతరం ఆయన రూ.17.50 లక్షల వ్యయంతో కాలనీలో నిర్మించిన హెల్త్ సెంటర్ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ ఛైర్మన్ బుల్లిబాబు, డ్వామా పిడి సూర్యనారాయణ, తహశీల్దార్ సునీల్‌బాబు, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ ఆదిలక్ష్మి, పార్టీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 'విద్యావ్యవస్థ బలోపేతానికి సిఎం చర్యలు'

మొవ్వ, ఆగస్టు 4, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల రూపరేఖలు మార్చి, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ఆయన గురువారం మొవ్వ మండల పరిధిలోని కూచిపూడిలో గల శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ సంస్కృత పాఠశాలలో రూ.69 లక్షల



వ్యయంతో నాడు–నేడు ఫేస్ – 2 పథకం కింద నిర్మించనున్న నూతన భవనానికి శంఖుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్మఒడి పథకం అందచేయడంతో పాటు జగనన్న విద్యాకానుక – జగనన్న గోరుముద్ద లాంటి పథకాలను కూడా అమలు చేస్తున్నారని వెల్లడించారు. అదే విధంగా పెదసనగల్లులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.42 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదులకు కూడా శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

చాట్రాయి, ఆగస్టు 4, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చాట్రాయిలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని తహిశిల్దారు విశ్వనాధరావు ఆకస్మికంగా తనిఖీ చేసి పట్టుకున్నారు. తహిశిల్దారు తెలిపిన వివరాల ప్రకారం చాట్రాయి గ్రామానికి చెందిన కంచర్ల సత్యనారాయణ ఇంట్లో రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు సమాచారం అందటంతో వెళ్లినట్లు ఆయన వివరించారు. రేషన్ బియ్యం 50 కేజీల మూటలు 45 ఉన్నాయని



మొత్తం 2250 కేజీల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

**బియ్యం అక్రమంగా తరలిస్తే చర్యలు**

రేషన్ బియ్యం అక్రమంగా తరలించినా నిల్వ ఉంచిన కఠిన చర్యలు తీసుకుంటామని తహిశిల్దారు హెచ్చరించారు. నిత్యం రేషన్ షాపులను కూడా తనిఖీలు నిర్వహిస్తామని రేషన్ బియ్యాన్ని ఎవ్వరు అమ్ముతున్నారో తెలుసుకొని వారిపై కూడా కఠినమైన చట్టాలతో కేసులు నమోదు చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్. డిప్యూటీ తహిశిల్దారు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత బిల్లు పక్కదారి'

ఎ కొండూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పిస్తామని ఎన్నికల సమయంలో వాగ్దానం చేసి అధికారం చేపట్టి బిజెపి ప్రభుత్వం 8 సంవత్సరాలు కావస్తున్న నేటి వరకు చట్టబద్దత చేయకుండా కేంద్ర ప్రభుత్వం పక్కదారి పట్టించి మాదిగలను మోసం చేసిందని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఏలిషా



మాదిగ విమర్శించారు. విజయవాడ–తిరువూరు జాతీయ రహదారి–30పై ఎ కొండూరు మండలం కంభంపాడు సెంటర్‌లో అధినాయకుడు మందా కృష్ణమాదిగ పిలుపు మేరకు అధికార ప్రతినిధి శీలం సుధీర్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షా శిబిరాన్ని గురువారం ఏలియా మాదిగా సందర్శించి మాట్లాడారు. 1994లో ప్రారంభించిన ఈ ఉద్యమం బడుగు, బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం 28 సంవత్సరాలుగా పోరాటం చేస్తుందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి, కేంద్ర ప్రభుత్వం బిల్లులను ఆమోదించకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. మందా కృష్ణమాదిగ పోరాట ఫలితంగానే 2004లో ఆరోగ్యశ్రీ పథకం, వితంతువుల, వికలాంగుల పెన్షన్‌లు ఆనాడు మంజూరైనట్లు మాదిగ జాతి గౌరవాన్ని కాపాడిన మాన్యశ్రీ మందా కృష్ణమాదిగ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ పోరాటమేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్ద మాదిగలు, ఎంఆర్‌పిఎస్ మహిళా కార్యకర్తలు ఏలిషా మాదిగను గ్రామంలో డప్పు వాయిద్యాలతో ప్రదర్శన నిర్వహించి పూలవర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## కిడ్నీ డయాలసిస్ రోగి మృతి

ఎ కొండూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన ఇర్రి బాలసుందరం (57) అనే కిడ్నీ డయాలసిస్ దళితుడు గురువారం ఉదయం మృతి చెందాడు. ఈ మండలానికి కృష్ణాజలాలు సరఫరా చేయాలని, కిడ్నీ డాక్టర్‌ను, కిడ్నీ ఆసుపత్రిని, డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సిపిఎం ప్రజా సంఘాలు నిర్వహిస్తున్న ఆందోళన గత ఎన్నో ఏళ్లుగా గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మండలంలో దీప్లానగర్, మాన్‌సింగ్, పెద్ద తండా, కేశతండా, మత్రియాతండా, చీమలపాడు వెంకట తండా, గ్రామాల్లో కిడ్నీ డయాలసిస్ రోగులు పిట్టల్లా రాలిపోతున్నారు. ఇకనైనా కృష్ణాజలాలు వెంటనే పంపిణీ చేయాలని కోరుతున్నారు. చీమలపాడులో గురువారం కిడ్నీ డయాలసిస్ వ్యాధితో మృతి చెందిన బాలసుందరం కుటుంబానికి రూ.10వేల ప్రభుత్వం మంజూరు చేసిన మట్టిఖర్చుల ఆర్థిక సహాయాన్ని రెవిన్యూ అధికారులు అందచేశారు. సర్పంచ్ మోర్ల లక్ష్మీ, జడ్పీటిసి గనియా, ఏసు భూషణం, పానెం ఆనందరావు, సిపిఎస్ ఛైర్మన్ జి.వెంకటరావు, గోపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టీల వ్యాపారి పరారీ !

గుడ్లవల్లేరు, ఆగస్టు 4 ప్రభాతవార్త: మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో చిట్టీల వ్యాపారి గత వారం రోజులుగా కనిపించకపోవడంతో గ్రామంలోని వివిధ రకాల వ్యాపారస్తులు ఆందోళన చెంది పోలీసులను ఆశ్రయించారు. గుడ్లవల్లేరు సంతరోడ్‌లో నివాసం ఉంటున్న చింతపల్లి వెంకటేశ్వరరెడ్డి(పాలరెడ్డి) కొన్ని సంవత్సరాలుగా చిట్టీలు వేస్తున్నామని, చిట్టీ గడువు పూర్తి అయిన డబ్బులు చెల్లించలేదని తెలిపారు. బాధితుల్లో ఎక్కువశాతం రూ.5లక్షల చిట్టీలు సెంటర్‌లో చిన్నచిన్న వ్యాపారాలు చేసే వారు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ఆదాయంలో చిట్టీలు కట్టి మోసపోయామని బోరున విలపించారు. ఈ మేరకు బుధవారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదును అందజేశారు. ఈ విషయంపై గుడివాడ డిఎస్పీ ఎన్.సత్యానందం స్పందించి బాధితుల వివరాలు సేకరించి పూర్తి విచారణ త్వరతితగతిన జరిపించాలని ఆదేశించినట్లు సిఐ జయకుమార్ తెలిపారు. బాధితుల నంచి వివరాలనుతెలుసుకున్నారు. చిట్టీల వ్యాపారి ఆచూకీ కనుగొని చర్యలు తీసుకుంటామని, అదే విధంగా బాధితులకు తగు న్యాయం చేస్తామని తెలిపారు.

## ఎ కొండూరు మండలంలో భారీ వర్షం

ఎ కొండూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం–జగదల్‌పూర్ జాతీయ రహదారి–30పై ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం చీమలపాడు సెంటర్‌లో గురువారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి జాతీయ రహదారిపై వరద నీరు నిలిచిపోవడంతో విజయవాడ–తిరువూరు వెళ్లే ప్రయాణీకులు, నూజివీడు – గంపలగూడెం వెళ్లే వాహన చోదకులు జాతీయ రహదారిపై రెండున్నర

### ఎన్‌హెచ్–30 జాతీయ రహదారి జలమయం



అడుగుల లోతు వరద నీరు ఆగిపోవడంతో ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ భారీవర్షం మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభమై సుమారు 5 గంటలపాటు కుండపోతగా కురవడంతో చీమలపాడు, రామచంద్రాపురం, కృష్ణారావుపాలెం, కంభంపాడు గ్రామాల్లో జాతీయ రహదారి జలమయంతో పాటు చీమలపాడు గ్రామంలోని రహదారులు జలమయమయ్యాయి. ఇకనైనా ఈ సెంటర్‌లో జాతీయ రహదారికి వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ప్రజలు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు ఎన్‌హెచ్ ఉన్నతాధికారులకు ఈ ప్రాంత ప్రయాణీకులు, ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు. నూజివీడు గంపలగూడెం ఆర్ అండ్ బి రహదారికి చీమలపాడు గ్రామంలో డ్రైన్‌ల సౌకర్యం ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## 'చంద్రబాబు, లోకేష్‌పై వైకాపా రాజకీయ దిగజారుడు ప్రచారం'

నూజివీడు, ఆగస్టు 4, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తన కార్యకర్తలతో అసత్య



ప్రచారాలతో కించపర్చే విధంగా మాట్లాడటం వైసిపి రాజకీయ దిగజారుడుకు నిదర్శనమని నూజివీడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎంఎంసి చైర్మన్ కాపా శ్రీనివాసరావు విమర్శించారు. నారా లోకేష్ రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే కడిగిన ముత్యంలాంటి వాడని, లోకేష్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక మంత్రులు రాంబాబు, శ్రీనివాస్ కించపర్చే విధంగా మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని ఇకనైనా జగన్‌రెడ్డి రాజకీయాల్లో హుందాతనంగా మాట్లాడటం నేర్చుకోవాలని, లేకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని కాపా శ్రీనివాసరావు హెచ్చరించారు. ఇంకా ఈ ప్రెస్‌మీట్‌లో పోతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ అక్కినేని చందు, నూజివీడు మాజీ జడ్పీటిసి అరకుట్టి పౌలు, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చందమాల సుందర్‌రావు, గొల్లపల్లి ఎస్సీ నాయకులు మల్లవల్లి ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

## కవుతరం పాఠశాల మైదానం అభివృద్ధికి పూర్వ విద్యార్థి విరాళం

గుడ్లవల్లేరు, ఆగస్టు 4 ప్రభాతవార్త: తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన వంతుగా సహాయం చేయాలనే సదుద్దేశంతో మత్తి వెంకటరమేష్ విరాళం అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు



బివిఎన్ఎల్.పార్వతి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కవుతరం గ్రామస్థుడైన మత్తి వెంకట రమేష్ పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధికి మత్తి అన్వేష్ చంద్ర జ్ఞాపకార్థం రూ.1.20లక్షలు విరాళాన్ని అందజేశారు. పాఠశాల అభివృద్ధికి సహాయం చేసిన వెంకట రమేష్‌ను గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు అభినందించారు.

